The First Telugu Bi-weekly in Andhra Desa The only Telugu Newspaper
for H. E. H. The Nizam's Dominions.

గోలకొండపత్రిక

1027

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

హైదరాబాదు, (దక్కన్.)

సం॥ చందా రూ ౭-౦-౦ అర్ధ ,, ,, ౩-౧౨-౦ విడి పత్రిక ౦-౧-౪	**GOLKONDA PATRIKA** HYDERABAD, (Dn) MONDAY 4-12-33	ఒక వారము తరువాత ప్రాతఃపత్రిక కోరినవారికి వెలకు ఇవ్వబడి లేదు.

సంపుటము ౭ } శా.శ.౧౮౫౫ శ్రీముఖనామసం॥ మార్గశిర బ॥ ౩ సోమవారము ౧-౩-౧౩౪౩ ఫ { సంచిక ౯౭

సత్యాగ్రహమూ, హరిజన సేవయూ

గాంధిమహాత్ముడు.

ఒక మిత్రుడు ఇట్లు వ్రాయుచున్నారు.—

"హరిజన సేవాసంఘము [illegible] లో నిపుణుడు [illegible] జ్ఞానముతో అనగా హరిజనులకు సేవచేయుటకు మాత్రమే [illegible] కొందరుగలరు. [illegible] అంగములో [illegible] చెప్పెదను. కొందరు [illegible] —అనగా [illegible] ఆపనిలో జరుగుచున్నదని [illegible] చేయుచున్నారు. [illegible] హరిజనసేవా సంఘములలో [illegible] తెలిసియుండుటవలన [illegible] ఉపయోగించి [illegible] తెలుపుచున్నాను.

"హరిజనసేవా సంఘములలో [illegible] యనుభవమును సత్యాగ్రహమును హరిజన సేవా సంఘము లతో చేర్చుట మీ కిష్టము కాదని నాకు తెలియును. మీరు [illegible] అందరికిని తెలియుటకు ఉపయోగింపవలయునని, [illegible] చేయవచ్చును."

ఈమిత్రుడు నాకు తన యనుభవమువలని లాభమును కలుగజేసినందుకు అతనికి నా కృతజ్ఞతను. అస్పృశ్యతా నివారణ సంఘమువంటి గొప్ప సంఘము ఇండియాలో వందలకొలది శాఖలను స్వార్థపరులు నామకార్థము పనిచేయువారిని లేకుండ శుద్ధముగా నుంచుట చాల కష్టమైనపని. నేనునమ్మను గూర్చి సేట్ ఘనశ్యామదాసుగారి

తోసి, దక్షిణ భాషాసారిత్వానుగుణ చర్చించి యుండిని సంఘమును సాధ్యమైనంత శుద్ధము గా ఉంచుటకు వారిపుడును శ్రద్ధవహించి యు న్నారని సెలవిచ్చుదును. నేనైనను ఇంతకంటె ఏమిచేయజాలను. నేనేమిగాని చేయజాలక పోయి నందువలననే ౨౧ రోజులు ఉపవాసము పూనవ లసివచ్చినది. హరిజనసేవకులలో దోషములను కొన్నగొన్న తెరాగున నేను వానినిగూర్చి వ్రాయు టవలన మాత్రము ఉపయోగ మేమిగాని ఉండదా లని తలచితిని. ఈచిక్కునుండి తప్పించుకొనుట కు మార్గమును నేను వెదకుచుంటిని. ఈ ప్రవా హములో సహాయుత్వారి సమయమునకు అఖరకు నాయనస్సు ఉపవాసమునకై పోయెనని నేను చెప్పినప్పుడు పాఠకుడు నమ్మవలసియున్నది. అయినను నేనీపత్రికలోనే తెలిపియున్నట్లుల ఆది నాకు చిన్నప్పటి నుండి అలవాటైనది, నామనస్సునకు విశేష ముగా శాంతి నిచ్చెను. అది చాల మేలుచేసి నదని నాకు తెలియును. అయినను ఒక్క మను ష్యుని ఈ వ్యాసము ఎంతమాత్రమును చేయగలదు కనుక కొన్ని యే నేను ఇంతవంటి పరిస్థితులయందు ఉపవాసములను ఒకదానివెంట నొకదానిని చేయు అభిప్రాయమున నున్నాను. ఆఅభిప్రాయము నింక ను వదలలేదు అది మనలమంచి నామనస్సు ను హెచ్చరించుచునే యున్నది. అయితే ఆవిష యమున యంత్రము ఎంత మైనమువంటి పద్ధతి సా ధ్యముకాదు. ఈ ఉపవాసమును ప్రారంభించినవెం టనే అందులో నాతో పనిచేయువారనేకులు పా ల్గొనుటకు సిద్ధముగానున్నారు కాని నాకుదానిని ప్రారంభించుటకు మార్గమింకను కనబడలేదు. అ ట్టిఉపవాసావళిని ప్రారంభించుటకు ముందుగా నాకుగాని నాలో పనిచేయువారికిగాని అందుకు మార్గముకూడ తోచవలెను. ఈలోపల నేను చె ప్పగల్గునది యింతమాత్రమే: అస్పృశ్యతనునిర్మూ లించుటకొరకు మాత్రమె, మతవిషయములందు చూపబడునట్టి భక్తితో ఉద్యమములో చేరువారు తప్ప ఇతరులు అస్పృస్యతను సమూలముగా ని ర్మూలించజాలరు. అట్టిసేవకులు ఇండియా అంతట ను చాలినంతమంది యుండినగాని లక్షలకొలది మంది జనుల హృదయములలో మనము పరివర్త నము చేయజాలము. సవర్ణహిందువులు ఒకకొనను హరిజనులు మరియొకకొనను ఉన్నారు. కాబట్టి తరతరములుగా వచ్చుచు మతసిద్ధాంతముల కుం డునంతటి గౌరవమును పొందియున్న ఈదురాచా రమును తపస్సు శుద్ధిలేక నాశముచేయుట వీలుకా దు. పట్టణములలోను పల్లెలలోను జరుపబడు సభ లకు వేలకొలది జనులువచ్చి హరిజనోద్యమము తమకిష్టమైనదని సూచింపుటకు కుసుపూర్వకము గా పైకిలిచ్చుచుండుట నా హృదయమునకు సం తోషము కలిగించుచున్నను, వారందరిని వారీసభ లకువచ్చి ఆమోదించుచున్నట్లు కనపడుదానిని వారిజీవితములలో ఆచరించవలసినదిగ అకస్మా త్తుగ కోరినచో వారు జవాబు చెప్పజాలరు. ఇం దు వారికి ఇష్టముకాకపోవుట కాదు కారణము, మరిఏమనగా ఆచరింపలేకపోవుట. ఈవిషయము నాకు తెలియును. ఇందువల్ల నామనస్సుకు కష్టమే అగుచున్నది. ఇటువంటిదానిని నేను పలుమార్లు నా అంతరంగిక మిత్రులలోనే గమనించియున్నా ను. వారు తాము సరియైనదని తెలిసికొని వెంట నే చేయవలసినదని నమ్మినదానిని తమ నడివడి లో వెంటనే అచరించుట తమకు కష్టముగానున్న ట్లు నాతో ఒప్పుకొనియున్నారు. తరతరములనుం డి వారికి యిష్టముకాకుండినదికదా, కాబట్టిచాల ధైర్యముతో పోరాడవలసియుండెను. అస్పృశ్యత హిందూమతమును తినివేయుపాపమనియు, దాని నమ్ముట భగవంతుని, భగవంతుని రక్షకత్వము ను, భగవంతుని మంచితనమును నమ్మకపోవుట యే అగునని యు తెలిసికొనినంత మాత్రాననే అ స్పృశ్యతా పిశాచము నాశము చేయబడజాలదు. సవర్ణ హరిజనుల హృదయములలో పరివర్తనము కలిగించుటకు సామాన్యులకంటె కొంచెముఎక్కు వ శుద్ధిగలవారి తపస్సు అవసరము.

అంత గంభీరమున్న, అంత పరిపూర్ణత మున్న, అంత పారలౌకికమున్న, అంత విమా పూర్ణమున్న అగు ఉద్యమమును ఎవరుగానిస్వా ర్థమునకై ఉపయోగించి కల్మషము చేయరాదు. దానివలన రాజకీయఫలములను పొందుటకు అట్టి వి అనుకోకూడదు. రాజకీయోద్దేశ్యములతో పని చేయుటవలన కష్టము అధికమగునని ఉద్యమము నడుపుకొలది గోచరము కాగలదు. అందువలన ఇప్పుడుండు గలభా అధికమగుటయేగాక ఇప్పు డుండు విరోధములకు అనేకములు కాకపోయిన ను మరియొకటియైనను చేర్చబడగలదు. శాంత ము పాపము! భగవంతుడు మనలను, అట్టి దుర్ద శ పట్టకుండ ఉద్యమమును కాపాడుగాక!

హరిజనోద్యమమునకును సత్యాగ్రహము నకును గల సంబంధమునుగూర్చి ఈమాట చెప్ప వలసియున్నది. చురుకుగా సత్యాగ్రహము చేయు గోరు కాంగ్రెసువారు వివిధ హరిజన సంఘముల లో కొలువు జేయుకొనరాదని నేను మునుపెంతగ గట్టిగా చెప్పియుంటినో ఇప్పుడుఅంత గట్టిగానే చెప్పుచున్నాను. హరిజనసంఘముల ఉద్యోగము లను సత్యాగ్రహోద్దేశ్యములను నెరవేర్చుటకై ఎంతమాత్రమును ఉపయోగింపరాదు. సత్యాగ్ర హణము ఒక అసాధారణమైన అయుధము. అం దులో కల్తీ చేయుటకు వీలులేదు. అది ధీరుల ఆ యుధము. అందువలన దానికి చాటేమియు అ క్కరలేదు. దానిని పట్టువడ్డలు అందరికిని తెలియు నట్లు ఉపయోగింపవలెను. కాబట్టి సత్యాగ్రహ ముచేయు కాంగ్రెసువార్లు, తమ విధ్యుక్తాచారము లక్ష్యమును సాధించుటకు తమ చేతనైనంత సేవ చేయవచ్చునుగాని అస్పృశ్య సేవకసంఘమునకు గాని దానియొక్క ఏశాఖలకుగ్గాని సంబంధించి యుండరాదు. అట్టసంఘములలో ఉద్యోగమును పొందియుండుటవలన వారు సత్యాగ్రహమునకు ను హరిజనోద్ధరణకును కూడ చేటుచెత్తురు ఇది జీవకశమునకుపోయి సత్యాగ్రహము వృద్ధియగుట కై ప్రార్థన చేసినట్లు ఉండును. అవిధమున భగ వంతునిగాని మానవునిగాని మోసపుచ్చజాల రు. మరియు నేను ఇదివరకు చెప్పినట్లు హరి జనోద్యమమును పూర్తిగా కాంగ్రెసువారికే ఎన లివేళనచో హిందూమతములో జరుగవలసియు న్న గొప్ప సంస్కరణము జరుగజాలదు ఎందు కనగా ప్రతి భారతీయుడును కాంగ్రెసుకు చెం దియుండుట నాకిష్టమైనను అట్లు చేరియుండలేదని నాకు తెలియును. ప్రతి హరిజనుడును కాంగ్రెసు కు చేరడు; ప్రతిహిందువు కాంగ్రెసువాడు కాడు. కాబట్టి హరిజనసంఘ మేదిగాని ఎంతమాత్రము రాజకీయముగాగాని ఒకపక్షమునకు మాత్రమే తానైనదిగాగాని ఉండరాదు. అందులో కాంగ్రె సువారును కాంగ్రెసుకు చెందనివారునుకూడ ఉం డవలెను. దాని ఉద్యోగములను మాత్రము స త్యాగ్రహములో మనకుగా పనిచేయునట్టియు, ఆఉద్యోగములం సాకుతో రహస్యముగాగాని, బ హిరంగముగాగాని సత్యాగ్రహమును వృద్ధిజేయు వారు కానట్టియు జనులకే యీయవలెను.

పల్లెటూరి ప్రజలనివేదనము

పాలేరు ప్రాజెక్టు

నేలకొండపల్లి

రైతుల ఘోష

మా. ఘ. శ నిజాం ప్రభువుగారు పాలేరుప్రాజెక్టు కట్టించిన సమాచారము అందరికిని తెలియును. అనగా పాలేరువాగుయొక్క మొత్తమునీరును నాయకన్ గూడెం చెరువులో పోయ్యబడినది. ఈచెరువు [౫] గజములయెత్తు నిలిచియుండునంత గొప్పదైయున్నది. దీనిలోనుండి రెండుకాలువలు తీయబడినవి (౧) చిన్నది (౨) పెద్దది. పెద్దకాలువయొక్క పొడవు ౨౫ మైళ్లు కలిగియుండి యీకాలువక్రింద ౨౦౫౦౦ యకరముల భూమిసేద్యము కాగలదు. చెరువునకు ౧౮ మైళ్ల దూరమున నేలకొండపల్లి అను గ్రామమునకు కొంచెం దూరమున [౩౨] తూము తయ్యారుచేయబడినది. ఇక రైతు స్థితిగతు లనులాలోకింపుడు. ఇన్నిటికి ముందుజనాబు అన్వరు తాలూక్దారు సాహెబు గారు దయచేసి మాసేద్యము నిమిత్తమై రోహిణికార్తెలో నీరు విడువబడును అని చెప్పివెళ్లిపోయిరి. తర్వాత జనాబు దుర్వం సాహెబు తాలూక్దారుగారు నేలకొండపల్లి, బంగారిగడ్డ, పాలెం, అనాసాగరం మొదలగుగ్రామములు తనిఖీచేయుచు మొత్తము ఖుష్కీభూమును సమపరిచితరీ కొరకై నిర్ణయముచేసుకొని మీరలు మిక్కిలిగా సేద్యమునిమిత్తమై చింతించవలదని చెప్పివెళ్లిపోయిరి. పాపము రైతులు తరిసేద్యము ప్రయత్నంలో సర్కారునుండి నూటికి ఎనిమిది అణాలవంతున వడ్డికి పైరూకలను తెచ్చుకొని భూములు సంపరచుకొని వర్షమునకై ఎదురుచూచుచుండగనే రోహిణికార్తె వచ్చెను. పొలములుసిద్ధము లేవద్యో, సర్కారువారినుండి నీరువచ్చుటయ్యే రోహిణికార్తె వెళ్లిన ౧౫ రోజులకు నీరువచ్చెను. నీరురాగానే రైతులు తలలగలిగి సేద్యము మొదలిడిరి. సేద్యముచేయుటకై దుర్వం సాహెబుగారి బలతంతము ఒకవైపునుండి, జనాబు తహశీల్దారుగారి వద్దినుండి ఒకవేళ ఖుష్కీభూములు తరికామకొరకు నమోదా వున్నతీరున రైతులనుండి జరుత భావీనాపము తీసుకొనబడునని బెదరింపులు ఒకవైపునుండి యున్నచిక్కులు కలిగినను బీద రైతులు ధైర్యముగలవారలై సేద్యము మొదలిడిన పిదప సంగతి విచిత్రముగా వున్నది. రెండుమూడు రోజులు కాలువబారీవున్న నాలుగుమూడురోజులు ఆగుట తగుసమయముకై నీరు రానందున నారుఎండిపోవుట తటస్థించి అతిజనాబు దుర్వం సాహెబుగారి వద్దకువెళ్లి మొఱచెప్పుకొనగా వారు అబ్యానీ ... కి ఆజ్ఞయిచ్చియున్నందున వారు పైతూములనుండి నీరువదలిరి. నీరువదలిన అప్పటికే కట్టపురాతనమయినందున నీరుఆపలేదని మరమ్మతు ప్రారంభించిరి. యిట్టి ఆలస్యములో రైతులను బహుగొప్పనష్టములు జరిగెను. ఇట్లుకొన్నాళ్లు జరిగిన అనంతరం కట్టతయారుచేసిరి. కట్టవున్నదనే ఆశతో నీరువిడువగానే గొప్పదర ములేకున్నను యెక్కువనీరు రాకున్నను నీరుప్రవహించగనే తెగిపోవుటమాత్రము కట్టవిధియై యుండెను. ఇట్టిస్థితిలో రైతులఅవస్థలు చెప్పవలసినదికాదు. ఇదియునుగాక గాదిద ఆరోగ్య బాడీదఆరోగ్య పంటలు పండించుకొని కొనిపెట్టలకు వెళ్లునపుడు ౨౫ రూపాయీలకు లోపులో తీసికొనుటకు యత్నించువారేకాని ఎక్కువలను ప్రతిరోజు ప్రతియొకరకు ౩౫ రూపాయీలు వ్యయపరచి తెచ్చిన ... ౨౫ రూపాయీలకు కష్టముగా అమ్మబడుట. అనగా బలిష్టమైన ఎరువు, వాటంపెట్టుట వాటం పెట్టుకూలీ యున్నిటికిని కూడా సహించి ౨౫ రూపాయీలకే విక్రయముచేసి లెక్కవేసుకున్న యందికిరాక, రానుపోను ఆ మబండిము సర్కారు మహసూలు చెల్లించేవరకు ప్రతిసునకు ౧౨ యెకరముభూమి అమ్ముటకు అత్యంతరంలేదు.

మరియు యకరం ౧ కి రు ౧౨అణాలేక ౧౩ రూపాయీలు చెల్లింపవలసి యుండును

(రయ్యతు పత్రికనుండి)

పడావ భూములకు శిస్తు

రైతులకు కష్టమనిపించుట

[ఒకవిలేఖరి] చిల్లకల్లు

రోగాల చెరువు

చిల్లకల్లుగ్రామము అముదబాదు తాలూకాలో అరణ్యపర్వత ప్రాంతములలో చేరియున్నది. ఇక్కడ దీపములేదు. పసుల్ చెరువను పేరుగల గొప్ప తటాకమొకటి గలదు. ఈ చెరువునకు ౫౦ మొదలు ౬౦ వుట్ల నీరు పట్టి ఆగును. దానికి నక మూడునాల్గుక్రోసుల దూరము రైతుల పట్టాభూములు వున్నవి. వాటిని సాగుబడిచేయుటకై రైతులు అంతదూరము పోవలసివచ్చును. ఇంక అసలుసంగతి ఏమనగా దానివిడా లేక ౧౦ రోజులు త్రాగినట్లైన రోగపీడితులగుదురు. అక్కడ పండు పంటవివర మేమనగా యిందుసమాత్రమే పండును. అందుకలన విపంట అక్కడ బీమారిలయిన వారికే సరిపోవును. సర్కారుపన్నును పెద్దలు సంపాదించి పెట్టినదాని సేదైన అమ్మి కట్టవలసియుండును. తటాకము స్థితి ఇట్లున్నది.

పడావ భూములకు శిస్తు

౧౩౫౬ ఫసలీలో ఈగ్రామం పటేలుగారును పట్వారిగారును, గిర్దావరుగారును ముగ్గురుకలిసి భూములకు నీరువచ్చునట్లు లెక్కవేసి శిస్తుచేసియుండిరి. కాని నీరు ఎక్కువలేదు. తాలూక తహశీల్దారు సా॥ గారు మాత్రము లెక్కతక్కాయం చేసి అమలుపెట్టినారు. తహశీల్దారు సా॥ గారు చప్రాసీలను పంపి పంటలనుఅమ్మించి సర్కారురకం భర్తిచేసికొనవచ్చును. కాబట్టి కాలీకిసులలో ఇచ్చటి రైతుల అవస్థ చెప్పవలసినదికాదు. ౧౩౫౩ ఫసలీలో చెరువుకు అయిదుమూరల నీరుండెను. అదిలో కొంతమంది రైతులు మొదట యెనిమిదిపుట్ల విత్తనములు పోశములున్నారు. అయున్నవారు యింతవరకు రోగబాధ ననుభవించుచునే యున్నారు. యిప్పుడు వెళ్లినతర్వాత చెరువుకు పదుల రామూరల నీరు వచ్చియున్నది. అయినను పట్వారిగారు తరిమ్మభూములు నీరుండగా సాగుబడిచెయులేదని ౧౨౦౦ రకం కాయంచేసిరి. గిర్దావరుగారు విచారించి త్రోసివేసిరి గాని మరల తహశీల్దారుగారు చ ౩ దై ప ౧౩౫౩ రోజావచ్చి ఫసల్ చెరువుభూము తనిఖీచేసి పట్వారి గారిమాటనే కాయంచేసిరి.

ఈబీనావరస్థా పడావ్వరకాలు రైతులు ఎట్లు చెల్లింపవలెనో ఈ తాలూకాలో అధారము అముదాలపైరు వాటికి పురుగు అంటివున్నది. తహశీల్దారుగారిని రైతులు ఆశ్రయించి వారుగాని పని అనుకూలముగా లేదు.

టీచరు రాక

(ఒక విలేఖరి)

కొండపాక ౨౦-౨-౪౩ ఫ.

శ్రీయుత ఎస్ రామచంద్రాచారి (టీచర్) కిండర్ గార్డన్ కదిపేటగారు (కిండర్ గార్టన్ విద్యాభ్యాసమున కై ,,నలగిరి" నల్లగొండ [ప్రైమరి]కు వెళ్లి పరీక్షలో మత్తీర్ణులై చ ౨౦ తేదీ సరియగు ౨౮ నవంబర్ తేదిన స్వస్థానమునకు విచ్చేయుచున్నారని తెలియుచున్నది

హత్యల వరుస

సికందర్ పూరు

సికందర్ పూరు జాగీరు ఎడారిలో షేకుహుసేన్ అను వతడు చంపబడినట్లు నిజామాబాదు జిల్లా బీంగల్ వార్త తెల్పుచున్నది. మాబూం అనువతడును అతని మనుష్యులును ఈ హత్యకు కారకులుగా నుండవచ్చునని అనుమానింప బడుచున్నది.

కాలగుట్ట

నవంబరు ౨౭ వ తేదినాడు మడికొండ పోలీసులు ఎంకి అను కల్లాలతెగ స్త్రీయొక్క శవమును పోస్టుమార్టెం పరీక్షకై హనుమకొండకు తీసికొనివచ్చిరి. ఆ స్త్రీ కాలగుట్ట అను పల్లెలో ఉంటుండెనట. దానిభర్త హత్యను కొన్నిరోజులకు పూర్వము దానిని క్రూరముగా హింసించెనట. నేరమునకు కారణము తెలియుటలేదు

అమ్రీద్

బీదర్ జిల్లాలోని అమ్రీద్‌లో కొన్ని రోజుల క్రిందట శివరెడ్డిని అతనికుమారుడు భీమరావును మరికొందరును కలిసి మర్దింపగా ఆరెడ్డి మరణించెనట

హుజూరాబాదు

సుమారు ౧౦ యేండ్లుగల్గిన ఒక హిందూబాలికను కరీంనగరు జిల్లాలోని హుజూరాబాదులో నెవరో చంపిరట. చంపినవాడు రూ ౨౫ ల విలువగల సొమ్ములను బాలికనుండి అపహరించుకొని పోయెనట,


—బులెటిన్

అఖిలభారత సహకార దినము

మెదకు

మెదకులో అఖిలభారత సహకారదినము చాలా మంచిగా జరిగెను. నవంబరు ౪ వ తేదినాడు మునిసిపలు ఆవరణలో సహకారులయొక్క సంపూర్ణ సభ మాపరింటెండింగు యింజనీరగు బాబురావు సా॥గారి అధ్యక్షతన జరిగెను. గ్రామ సంఘములనుండి పలువురు సభ్యులు వచ్చియుండిరి. మెదకు సహకార కేంద్ర బ్యాంకుయొక్క కార్యదర్శి సాంవత్సరిక నివేదికను చదివెను. ఉపన్యాసములు ఉర్దులోను తెలుగులోను, ఇంగ్లీషులోను ఒసంగబడెను. ఇంగ్లీషులో ఉపన్యాసమొసంగిన జాకోబ్ జ్యార్జి బి ఏ గారు సహకారదినముయొక్క ప్రాముఖ్యతనుగూర్చియు, సహకారమువలన సాధింపదగిన గొప్పపనులనుగూర్చియు వివరణచేసిరి. అభివృద్ధి పొందుచున్న సంఘముల ప్రతినిధులకు బహుమానపత్రము లొసగబడెను. ఈ ఉత్సవమంతయు కడపట ,,ఎట్ హోమ్"తో ముగిసెను.

—బులెటిన్



కొండపాక శాసనము

(ఒక విలేఖరి)

కొండపాక, చ ౨౦ వ తే సాయంగాల ౪ గం|| సిద్ధిపేట తాలూకా సిద్దిపేటలోని కొండపాక గ్రామములో మహా విశాలమై మిగుల పురాతనమగు రుద్రేశ్వరాలయముగ లదు ఇది ప్రతాపరుద్ర మహారాజు ప్రపంచకాలమందు నిర్మింపబడినట్లు దృష్టాంతములు గలవు ఆటి దేవాలయ ఆవరణలో రుద్రేశ్వరుని ఎదుట ఒక నల్లరాతితో చేయబడిన నందివిగ్రహము మరియు ఆచ్చట గజము ఎత్తుగల నల్లరాతి స్తంభములపై ౨ శాసనములు విడివిడి అక్షరములు దేవనాగరి భాషలోను నున్నట్లు తెలియుచున్నవి కాని అభాషజ్ఞుల్లేని వారి కవి గోచరించవు.

మరియు యీ గ్రామమందు మల్లేశుని గుట్టయను పేరం ఎరుగా విశాలమైన పర్వతము గలదు అట్టి గిరిపై ఒక ఎత్తైన స్తంభము గలదు దానిపై శాసనము లిఖింపబడియున్నది అద్దాని చేరువనే రాతిపై అవు మరియు లేగ రూపములు కొట్టబడియున్నవి కావున లక్ష్మణరాయ పరిశోధక మండలివారు దీనిని పరిశోధన చేయుదురుగాక

చందూరు చాదస్తము

(2000 రూపాయిల మసి)

చందూరు అను గ్రామములో ఒక సప్తాహము జరుగబోవుచున్నది దానిలో యేడువేల రూపాయిలు మసికాబోవుచున్నవి ఈమసిమండి బ్రాహ్మణులు, సాహుకార్లు నవవంతులు వీరొంతమంది దీపలతో ఏడురోజులవరకు అన్నదానము జరుగుచుండునని తెలియుచున్నది మన దేశముయొక్క ఆర్థికస్థితి ఇటువంటి చాదసమునుండి గాక మరిదేనినుండి చెడిపోవునో పాఠకులే గ్రహింపవలయుగాక' ఈధనములో కనీస పక్షము 3 వేల రూపాయిలు పేదల కరణాలయమునకో గాని, పేద విద్యార్థుల సహాయార్థమేగాని గ్రంథాలయమునకో ఉపయోగించిన యెంత బాగుండెడిది వీటన్నిటిని వదలినను మన హైదరాబాదులోనున్న బాలికల ఉన్నత పాఠశాల అభివృద్ధికొరకై వినియోగించిన ఆ జరుగబోవు సప్తాహము కంటె సత్ఫలప్రదమనియు, పుణ్యకార్యమనియు నేను భావించుచున్నాను

జె ఆదినారాయణగుప్త
(వకీలు)

ఇప్పటియాదగిరి అప్పటియాదగిరి అవునో కాదో

గొప్పగొప్ప దక్షిణయాత్రలనెల్ల సేవించితిమి మహా ఘనతజెందిన నైజాం రాష్ట్రములో దక్షిణకాశియని పేరువడసిన శ్రీ రాజరాజేశ్వర క్షేత్రము వేములవాడ మరియు పూర్వము సత్యవ్రతయను మహా పత్రప్రతాపునిచే ప్రసిద్ధికెక్కిన లక్ష్మీ నృసింహ క్షేత్రము యాదగిరికూడ చూచియుంటిమి కాని పద్యస్థానములు ఇప్పటి ఇట్టి సౌకర్యములు ఇచ్చటి కట్టుదిట్టములు ఇచటి యాత్రికుల సమూహము ఆనందముతో ప్రతిష్ఠితమైన వీరకొండల హనుమంత రావుగారి ఆదరణ భక్తి శ్రద్ధాది తరుణములు మరియు భక్తిపూర్వకముగా భక్తులచే కట్టించబడిన గొప్ప సౌధములు చూడ పై దివ్యక్షేత్రముల నన్నిటిని మరుపుజెందింపనట్టి యీ యాదగిరి నేమకటి వేదగిరియను నామము మొదలుమాపినట్టి ప్రతిమానవునకు స్పష్టమగు కలుగునటువంటి నిస్సంశయము. ఇచ్చట సుంకము లభించు ముఖ్యముగా కొంత పోవుచే ప్రతివిశ్వపు యాత్రికుల జగతమునకు ముఖ్యకారణమని తోచుచున్నది. మరియు రావుగారి భక్తి శ్రద్ధచే గుట్టపైకి తేబడిన కొళాయిలు మొదలగు జనసౌకర్యములే ఇట్టి దివ్యక్షేత్ర మహిమను వేయినోళ్ల కొనియాడుటకు మూలాధారములని తోచుచున్నవి

ఇతరదేవాలయాముల కున్నరీతిగానే సుఖసౌఖ్యములు యొక్కువగా యీ దేవస్థానమునకు లేక యున్నను ఇతర దేవస్థానములతోపాటు స్వామివారి నిత్యనైవేద్యోత్సవాదులు నిరాటంకముగా జరగచేయుచుండుటకు అమూల్యధనమును హనుమంతరావుగారి భక్తిశ్రద్ధ ఉపాకరణీయ వితరణామనేదని కొనియాడదగినది రావుగారి ఇట్టి భక్తిశ్రద్ధలకు యెల్లప్పుడు మిహారు తోడ్పడుగాక

ఇట్లు యాత్రికులు

ముఖ్తాజాగీరుల ప్రజలకష్టములు

శ్రీ మహాప్రభువులు ఇదివరకే విశాలహృదయులై తమ ప్రజలను రక్షించుటకన్న మహోదారత్వము కార్యము లేదని సన్ ౧౩౫౧–౫౨ ఫసలీలలో తమ రాష్ట్రములోని రైతులకు నాల్గవ వంతు మాఫీయిచ్చిరి.

ఇప్పటి ఆర్థికస్థితులు నానాటికి హైన్యదశలో నుండుట గమనించి ఈ సన్ ౧౩౫౩ ఫసలీకి మిక్కిలి యుదారముతో ఖుష్కీభూముల రకములో ఎనిమిదవవంతును, గత రెండువత్సరముల తోపాటు ఇచ్చుటకు నాల్గవవంతున్నూ మాఫీ యిచ్చిరి.

ఇందువలన రైతులు ప్రభువరేణ్యుని యుదారమును పలువిధముల కొనియాడుటయేగాక అమితానంద భరితులయిరి.

ఇదియేగాక ప్రభుత్వమువారు గావించిన ప్రజాహితకార్యము లనేకములు గలవు. వారి శాలలభివృద్ధిపరచుట, పరపతిసంఘములు స్థాపించుట, ప్రాజెక్టుల నిర్మించుట తకావి మంజూరిచేయుట మొదలగు లాభములను కేవలముఖాల్సాగ్రామముల ప్రజలే అనుభవించుచున్నారు.

ఇట్టి న్యాయప్రభుత్వములో కొన్ని ముఖ్తా జాగీరుల ప్రజలు అనుభవించుచున్న దుర్భర కష్టములకు విధిని దూరవలయునా లేక పాలకులనా! ఈముఖ్తాజాగీరు ప్రజలకు దైవవశాత్తమునకుతోడుగా ప్రభుత్వ బాధవముకూడ ప్రాప్తించినది ప్రభువు మిన్నకుండిన వీరలకు దిక్కెవ్వరు?

ధర్మాత్ములైన సంస్థానాధీశులు ముఖ్తాజాగీరుదారులు ఇతరుల ప్రేరేపణ ప్రోత్సాహములేకయే తమరైతులకు గౌర్నమెంటుతోపాటు మాఫీలుయిచ్చి కర్తవ్యముగ గణించుచున్నారు.

కఠిన హృదయులైన ముఖ్తా జాగీరుదారులు పెట్టుబాధలు సహింపజాలక, పండుట పెంచెడి శిస్తులను అక్రమమైన పన్నులను చెల్లించలేక దివారాత్రములు వెట్టిజేయజాలక విసిగి వేసారి గర్భదరిద్రులై కట్టవస్త్రము, తినుటకన్నములేక క్షుత్పీడితులై ఈప్రజల మొర ఆలకించువారెవరు? ప్రభుత్వమునకు ఈప్రజల దుస్థితులను తెలిపి మమ్మీ విపత్సాగరమునుండి దరిజేర్చు మహాపుణ్యపురుషులెవరు? ఏశాట్లైన మన ప్రభువరేణ్యునిదయకు పాత్రులమగుటయే మనము వేరొనయే బ్రతుకుట కాధారమైయున్నది.

గత రెండువత్సరములకన్న నిప్పుడు కొంచెమెక్కువ కష్టశ్రద్ధతో ముఖ్తాజాగీరుల ప్రజలకు కేలూతనిచ్చి దరిజేర్చుట పరోపకారమని నెంచి ప్రాజ్ఞులైన న్యాయవాదులు, పత్రికాధిపతులు తమ అభిప్రాయములచే సానుభూతిని పత్రికాముఖమున వెల్లడించుచున్నారు. దైవము త్వరలో వీరల సఫలీకృత మనోరథుల జేయుగాకయని ప్రార్థించుచున్నాను.

ఈస్థితిలో ఎప్పుడు ఏవేళ్ల మాఫీయివ్వవలసినదని సర్కారువారివలన ఆజ్ఞ. వీనుల సోకునో యని ఇస్ఫందార్ నెలలో వసూలుకావలసిన పూనాసరకము ఈ దైనెలలో వసూలు చేయుచున్నారు.

శ్రీనిజాంప్రభువుగారి పాలనావిధానము దినదినము ప్రజలకు సౌఖ్యావహమై ఇతరదేశములలో [illegible] వ్యాపించుచుండి ముఖ్తాజాగీరుదారులు తమ పాలనా పద్ధతులయందు ఎట్టిమార్పును కలుగజేయకుండుటచే ప్రభుత్వ కళంకమునకును ప్రజాకష్టములకును కారకులు అగుదురు.

ప్రజలు ఖాల్సావారైనను ముఖ్తా జాగీరుల వారైనను ప్రభువుగారికి చారుభయుల కష్టములు సమాన బాధాకరములే. ఈవిషయమునే ముఖ్తా జాగీరుదారులు అతిశీఘ్రమున గమనింపనియెడల ప్రభువుగారి నిర్దయకు పాత్రులగుటకు సందియములేదు. శ్రీవారి ఫర్మాన్ రాకపూర్వమే వారి ఖాల్సాపద్ధతులను గమనించి తమ ముఖ్తా జాగీరులలో వటులనే నడుపుచుండినయెడల ప్రభువుగారికి జాగీరు ముఖ్తాదారులకును వారి ప్రజలకును మొత్తమున రాష్ట్రమంతటికిని గౌరవప్రదముగా నుండెడిది.

అథమము ప్రస్తుత సంచలనావలోకనము వలననైనను తమపూర్వాభిప్రాయములనుపోగొట్టి జనాభిప్రాయానుకూలము. అవసరమైన మార్పులజేసి వారిప్రజలకు హితముగూర్చుట వారి కర్తవ్యమైయున్నది.

ప్రభుత్వ ఉన్నతోద్యోగులు పత్రికాధిపతులు, న్యాయవాదులు, ఉదార పురుషులు ఈ ముఖ్తా జాగీరుల ప్రజలకష్టమును అనుభవించు కష్టములను శ్రీ ప్రభువుగారికి తెలిపి ఖాల్సాతోపాటు సన్ ౧౩౫౧–౫౨ ఫసలీలలో గౌర్నమెంటువారు ఇచ్చినా మాఫీతో సహా ఈమూడువత్సరముల మొత్తంమాఫీని ఈ సంవత్సరము యివ్వగలందులకై హెచ్చరింతురుగాకయని పలువిధముల ప్రార్థించుచున్నాను.

ఇట్లు

చ ౨౯–౨–౪౩ ఫ ఒక ముఖ్తానివాసి

నన్నయవర్ధంతిశోభ

పై శీర్షికతో ౧౯౪౩ ఫిబ్రవరి ౫వ తేది సోమవారపు గోలకొండ పత్రికయందు నేనొక వార్తను ప్రకటించి యుంటిని. దానికి జవాబుగా శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయము, గౌరవ కార్యదర్శి శ్రీయుత సీతారామరావుగారు ౧౯౪౩ ఫిబ్రవరి ౧౫వ తేది సోమవారపు పత్రికయందు ఒకజాబును ప్రకటించియుండిరి. అనవసరవాగ్వాదములకు దిగుటకు నాకిష్టము లేకపోయినను వీరిలేఖ ఎందాకో [illegible] నుండుటచే ఒకటి రెండుమాటలలో సమాధానమునిచ్చి, యిటుపై వారెవరు వ్రాసినను మిన్నకుండ దలచినాడను.

వీరు సూచించిన ప్రథమవిషయము నావ్యాసమునందలి ముద్రణాదోషములు. మనరాష్ట్రమున ఆంధ్రభాషకు తగిన ప్రోత్సాహమివ్వవలయునని ప్రజలకుగాని, ప్రభుత్వమునకుగాని యింకను దయగలుగలేదు. ఆంధ్రభాషావిషయమున ఈ ప్రాంతపుటాంధ్రులమగు మనమెంతయో వెనుకబడియున్నారము. భాషాభిమానులకిది అర్థములయందైక సత్యము. అభిమానము శూన్యమగుట రెండవవిషయము. ఈకారణములచేత పత్రికానిర్వహణమే బహుక్లిష్ట సమస్యగనున్నది. ఇట్టిపరిస్థితులలో అటుకట్టబడినదియుండ గోలకొండ పత్రికాధికారులు తెన్ను [illegible] గలుగుచున్నందులకు వారికెంతేనియు హృదయపూర్వక కృతజ్ఞులమై యుండక తప్పదు. ముద్రణాదోషములుండక తప్పవు. క్రమేణాభివృద్ధిగాంచి నిర్దుష్టముగ నుండగలందులకై యాశించుట మనధర్మముగాని ముద్రణాలోపముల సూచించి అధిక్షేపించుట మెచ్చదగిన విషయము కాదు.

రెండవది భాషాదోషములు ప్రమాదోధీమతామపి. ఆనవాక్యము మొదటపుట్టినదే భాషావిషయమున. భాషావిషయము వ్రాతలయందట్టిలోపము నుండెనేని వాటి సవరణలను వివరముగ భాషను చెడదా? నిర్ణయించి విమర్శింప దలచుటగొప్పసాహసమని గ్రహింప జాలకున్నారు. గ్రామ్యభాష, గ్రాంథికభాష వాడుకభాష ఇవియవియని చెప్పనేల. భావముగ్రక్తమగు నెట్టిభాషనైనను పరిగణింప ఇదుచుండునదుట శ్రీ రావుగారికింకను తెలిసికొనజాలకపోవుట విచారకరమైన విషయము.

అసంగర్భపు వాక్యములు—అసత్యములు. కలవనికూడ వెలవిచ్చియున్నారు. వ్యాసములోని సత్యాసత్యముల నిర్ణయించుకొనుటకు నాటిసభకు విచ్చేసిన పెద్దలే అక్కడ ఉపన్యాసాంతరమున వీసభినన నోటుమండి, ఎవరియే మనవారికిన్న లోపము ఒక కట్టుదిట్టములకు లోబడి సభ జరుపుటంతే. యంతవరకును తెలియక ఎవరికివారు నాయంతటివాడు లేడను అహంభావము పోవనేరక సభానంతరముకూడ సభికులు గుంపులుగుంపులుగాగూడి యీ విషయమునే చర్చించి పరియొక అరగంటకాలము గడిపినసంగతి రావుగారికి తెలియదా? ఏదో తోచినట్టి జవాబునొసంగిన లోకమును మోసపుచ్చుట సాధ్యమా? ఏదిసంగర్భమో యేది యసంగర్భమో నాటిసభికులే నిర్ణయించుకోగలరు.

నాటి సభాధ్యక్షులపై అనవసర విమర్శన గావింపబడినట్లుగూడ వ్రాసిరి. వ్యాసమున నక్షరముచెప్పకొనినవారి కంటెను నిష్పక్షపాతముగ ఉపన్యాసకులందరి విషయములు ప్రేక్షకులలో ప్రచ్చించినవారి వినయముతో సహా విమర్శించియుంటినని గ్రహింపగలుగుదురు.

నావ్యాసమునందు శ్రీసి॥ సూ॥ శాస్త్రిగారికి కొసరబడిన కాలముగాని వారుపన్యసించిన కాలముగాని ప్రాధాన్యముకాదు. పదిహేను నిమిషములో అరగంటో ముప్పావుగంటో ఉపన్యసించుటకు వచ్చి నిలబడగనే యుక్తిర ఉపన్యాసగళ విషయముపై వహించని యధికారము తమపైవహించి మీకింతేమైన అని అధికారమును చలాయించిరనే శ్రీశాస్త్రిగారు యగ్రులైనారను దోషముగాని అరగంటలు పావుగంటలు విషయముకాదు. అరిగి ఒకపర్యాయము వీరు నావ్యాసమును చంచలచిత్తులుగాక చదువుకొని నిజము గ్రహింతురుగాక.

నాటిసభా విషయములను సరిగా అర్థము చేసుకొనలేక, సభ అసహ్యకరముగ జరిగినదని భ్రమించియుండినవారికంతకన్న వేరే కావలసినదేలేదు.

సభ జయప్రదముగ జరిగినదనిఎంచుటయే ఆంధ్రుల ఆశయము. అట్లుగాక అసత్యపు వ్రాతల మూలమున లోకమును మాయజేయవలదుట వైరిత్వము.

పంతం అంజనేయులు నాయుడు

గోలకొండ పత్రిక

శ్రీముఖనామ సంవత్సర మార్గశీర్ష బ॥ ౨

సోమవారము

యాదగిరి, ప్రస్తుతకర్తవ్యము

యాదగిరి దేవాలయము యొక్క ఆదాయ వ్యయ నిర్వహణ విషయము విగ్రహారాధన విశ్వాసముగల హిందువులకు ఇక నెంతమాత్రము ఉపేక్షణీయముకాదు త్వరలో అది సరిగా పరిష్కరింపబడనిచో ఈరాష్ట్రపు హిందువుల గౌరవమునకు అది గొప్పకళంకముగ తేగలదు. వీరకాయల హనుమంతరావుగారిపై ఈమధ్య పత్రికలలో మోపబడిన నేరములన్నియు సత్యమైనను అసత్యమైనను, యాదగిరి దేవాలయ పాలనము వారి చేతిలోనుండుటకు విజ్ఞులెవరుగాని యిష్టపడునట్లు తోచుటలేదు వాస్తవములోనైనను ఈ శ్రీ హనుమంతరావుగారిని గూర్చి యింత ఘోష జరిగిన ప్రభుత్వమువారివద్దకూడ కార్యాలు జరుగవలసివచ్చుట నిక్షేపమని మేమూతలచజాలము.

గతసంచికలో గౌరవవంతుడగు ఒక విశేషరి యాదగిరి దేవాలయమును గూర్చివ్రాసినవిషయములు గమనింపదగినవైయున్నవి ఈ పైదినాడు హైదరాబాదునుండి శ్రీయుత వామన్నాయకుగారివంటి పెద్దలు కొందరు యాదగిరికివెళ్లి వీరకాయల హనుమంతరావుగారితో మాట్లాడి అచ్చట వసూలుచేయబడుచుండు భక్తకైంకర్యపు రుసుములు చాలావరకు తగ్గింపబడునట్లు చేయుటయేగాక యాత్రికుల సౌకర్యార్థము మరికొన్ని యేర్పాటులను చేయునట్లు శ్రీ హనుమంతరావుగారివద్దనుండి మాట దీసికొనియున్నరు. మాపాఠకులకు తెలిసియేయుండును ఇట్లు కొద్దినుండి క్రొత్త పద్ధతులు అమలుపరుచబడెను. అప్పుడునుండి నైదింటి వరకు దేవాలయమునకువచ్చిన ఆదాయము పూర్వసంచికలో వివరింపబడియున్నది ఆలెక్కప్రకారము సంవత్సరమునకు సుమారు ౪౦ వేలరూపాయల ఆదాయము వచ్చునని తెల్పబడెను. ఇది పన్నులు చాలావరకు తగ్గింపబడినపిమ్మట ఇంక దీనికిపూర్వము హెచ్చుపన్ను లుండినపుడు ఇంతకంటె ఎక్కువఆదాయమే వచ్చియుండవలెను, అయినను యాత్రికులకు యాదగిరిగుట్టవద్ద తగు సౌకర్యములున్నట్లు కనబడదు ఇంతద్రవ్యము ఏవిధముగ వ్యయమైనదో అడుగువారేవరు లేనందువలననగదా ఈగతికివచ్చినది

కాబట్టి ప్రస్తుతము ముఖ్యకర్తవ్యమేమనగా దేవాలయముయొక్క ఆదాయ వ్యయాది విషయములను నిర్వహించు కార్యనిర్వాహకుడు దేవాలయమునకు పోవు భక్తుల పక్షమున నొక కమిటీ జవాబు చెప్పవలసి యుండునట్లు ఏర్పరుచవలయును ఈ కమిటీకి దేవాలయములు, విగ్రహారాధనము — వీటికి సంబంధించిన సూత్రము హిందూమతధర్మములయందు విశ్వాసము గలిగి సద్వర్తనులగు ప్రాజ్ఞులు సభ్యులుగా నుండవలెను మొదలు హిందూమతమునందే విశ్వాసము లేనివారికి ఈ కమిటీలో చోటిచ్చుటతగదు తర్వాత ఈకమిటీని ఏర్పాటుచేయువారెవరు అన్నప్రశ్న పుట్టుచున్నది, మొదట శ్రీ హనుమంతరావుగారు నగరమునుండి గుట్టకుపోయిన పెద్దలతో నగరమునకు తానువచ్చి కమిటీ యేర్పాటుచేయు విషయము మాట్లాడెదనని మాట యిచ్చి యుండిరట కాని యిప్పుడు నగరమునకు వచ్చుటకు బదులు నల్లగొండ అవ్వల్‌తాలుకాదారుగారికి హైద్రాబాదు పెద్దల జోక్యము తప్పించవలసినదని దరఖాస్తు ఇచ్చియున్నట్లు తెలుపబడుటచూడ ఈ శ్రీ హనుమంతరావుగారు కమిటీ ఏర్పాటుకు సుముఖులుగా నున్నట్లు తోచదు అయినను వీరి సుముఖతతో మనపెద్దలకు పనిలేదు. వారు అసలు ధర్మకర్తవైనను,—అక్కడ అసాధ్యమైనచో,—సర్కారువారివద్దనైనను పోరాడి పైజెప్పినట్టి కమిటీని ఏర్పరుచవలయును సర్కారు జోక్యములేక కోరినప్రకారము పరిస్థితులు చక్కబడినచో సంతోషము

మరియొక కర్తవ్యమేమనగా శ్రీ హనుమంతరావుగారిని కార్యనిర్వాహకత్వమునుండి తొలగింపవలసి యున్నది. వారి చర్యజూడ ఎప్పటికైనను అనుమానాస్పదముగానే కనుపించుచున్నది వారిస్థానమున విచారణ కమిటీయొక్క సలహాతో ధర్మకర్త ద్రవ్యవిషయమున నమ్మదగియుండి, మంచి నడవడియు, సామర్థ్యమును గల మరియొకరిని కార్యనిర్వాహకునిగా నేర్పరుచవలసి యున్నది ఇంతేగాక ఆదాయవ్యయ సంబంధములగు లెక్కలను ప్రతివత్సరము ఆడిటు చేయించి అందరికిని తెలియజేయుట ఆవశ్యకము. ఈవిధముగనే ప్రజాభిప్రాయము సదరు దేవాలయ విషయమున జాగ్రదవస్థలో నుంచబడి అధర్మమునకు ఒక అడ్డుకట్టగా నుండగలదు

స్థానిక వార్తలు

సంస్థాన పరిపాలనాభివృద్ధి

మ. ఘ. వ. ప్రభువుగారి సంతోషము

చౌమహల్లా విందులో ప్రశంస

చౌమహల్లాలో జరిగినవిందులో రాజప్రతినిధి తమకుజేసిన స్వాగతమిచ్చుచు మ. ఘ. వ. నిజాం ప్రభువుగారిట్లు ఉపన్యసించిరి —

యువర్ యక్సలెన్సీ అయ్యలారా,

ఈరాత్రి విలింగ్డను ప్రభువుగారికి విలింగ్డనుప్రభ్వీకిని స్వాగతమిచ్చునప్పుడు నాకు పూర్వమిత్రులను కలిసికొనినట్లున్నది కారణమేమనగా హిజ్ యక్సలెన్సీగారు మొదట బొంబాయిగవర్నరుగాను తర్వాత మదరాసుగవర్నరుగాను నుండినప్పటినుండియు వారితో నాకు పరిచయము నుండుటయేగాక పశ్చిమరాజధానిలో వారు నాకొసంగిన సత్కారము జ్ఞప్తికివచ్చినప్పుడు ఇప్పటికిని నేను ఆనంద పరవశుడనగుచుందును, ఈ పూర్వ మైత్రీబంధముకు ఉపోద్ఘాత్యము నేను ఢిల్లీకిపోయి రాజప్రతినిధి దంపతులను దర్శించినపుడు వృద్ధిపొందినది. ఇట్లు సాధారణముగా ఎవరైనను ఎప్పుడుగాని రాజప్రతినిధిగారు వచ్చినపుడు స్వాగత మిచ్చుటవలన కలుగు ఆనందము ఇప్పుడు చిరకాలగత మైత్రీబంధ స్మరణముచే అధికము చేయబడినది

విలింగ్డను ప్రభువుగారు వారిపూర్వపు గొప్ప స్థానములను వహించినపుడు ఇండియాయొక్క చరిత్రలో ప్రధానాంశములు అప్పుడు ఇండియాకు రెండు అత్యవసరము లై యుండెను వాటిలో ఒకటి శాంతిరక్షణమును ధైర్యముతో ఉద్ధరించుట రెండవది ఇండియా భాగ్యమును జోడించి యున్నట్టి (ఇప్పుడు కనడా, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా ...) ఈ దేశము ఉపభోగింపుచున్నట్టి స్వాతంత్ర్యము... ధింపవలెనవరకు పడిపించుట, ఈరెంటిని ఇతరులందరికంటె ఎక్కువగా సాధింపగలవారు విలింగ్డను ప్రభువుగారని ఆకాలమున తలచుబడెను ఇప్పటికి ప్రభువుగారు రాజప్రతినిధిగా నుండవలసిన కాలవ్యవధిలో సగము దాటిపోయినది కాలో

ప్రగానే ఆరెండు ఉద్దేశ్యములు ఎంతనిజముగా సఫలీకృతము లగుచున్నవో స్పష్టమైనది దీనికంతయు తోడుగా నాసంస్థానము ప్రాచీనకాలమునుండి బ్రిటిషు ప్రభుత్వముయొక్క విశ్వాసపాత్రమైన మిత్రముగా నున్న విషయమును సంబంధములను, అంతటితో గాక పూజ్యమైనట్టి దేశమునకు ఆధారమైన పెలుచుకొని వేయు ప్రయత్నముతో కార్యరూపమున ఉపకరించునట్టి ఆసాధారణమును మాప్రభుత్వము చేయ ప్రయత్నించుచుండెను.

నాసంస్థానములోని విషయములను గూర్చి యిటువంటి నేను ముద్రించి తెలిపెదను. అప్పగింతలు పేర్కొనవలెను. ఈ అప్పగింత యువరాజ యక్సలెన్సీ గారును యువరాజ యక్సలెన్సీ గారు ప్రభుత్వమున్ను చేసినట్టి పకారమే. సువిధముగా విశ్వాసముగలదను అభిప్రాయము మేర్పడుటవలన ఉభయ ప్రభుత్వముల దృఢమైత్రి. సిమెంటు చేసినంత గట్టిదైనది.

ఇర్వెను ప్రభువుగారు ఇచటికి వచ్చిపోయిన తర్వాత జరిగియున్న నాల్గైదు కాలములోను నా ప్రభుత్వమంతయు ముఖ్యమైనది (మంత్రులు) చాలామట్టుకు ఎప్పుడుతెలిసికొనెదను లండనులోనో, ఇండియాలోనో, ఫెడరేషనుకు సంబంధించిన సమస్యలలో మగ్నులై యున్నారు. ఆ దేశాలములలో సంస్థానములో పరిపాలనయు ఏ ఆటంకము గాని లేక పూర్వముకంటె మంచిదయినది. దీనికంతయు కారణమైన నా మంత్రివర్గము యొక్కయు తదధ్యక్షుని యొక్కయు పనిని, గుండ్రబల్ల మహాసభ (రౌండుటేబిల్ కాన్ఫరెన్సు)లో నా ప్రతినిధి వర్గముయొక్క పనిని నేనిసమయమున ప్రశంసింపవలసి యున్నది.

సంస్థానపు ఆదాయవ్యయముల అంచనా పత్రములో పన్నులను ఎక్కువచేయుటగాని వైజ్ఞానిక కార్యములు తక్కువచేయుటగాని లేకయే ఖర్చుపోను నిలువ కనపడుచున్నది ఇదివ్యవసాయకుల కష్టములనుతీర్చుటకై ప్రత్యేకముగా మాఫీనిచ్చియుండియు—భూమిశిస్తులో నే ఈమాఫీలు సుమారు ఒకకోటి రూపాయలైనది—సాధ్యమైనది.

అధికముగా ఆర్థికమస్థితి పీడించుచున్న ఈ కాలములో వరుసగా బడ్జెటులు (ఆదాయవ్యయముల అంచనాలు) తృప్తికరముగా నుండుట నా ప్రభుత్వమందు ఆర్థిక సభ్యులైన సర్ అక్బర్ హైదరీగారి సామర్థ్యము వలననే అయియున్నది. మరియొక విధముగాకూడా ఈసభ్యులండనులో జరిగిన రాజ్యాంగనిర్మాణ విషయ చర్చలలో వారుపనివాల ముఖ్యమైయుండుట వలన ఆచటువారు ప్రసిద్ధులైనారు.

ఆదే కాలములోనే ఇండియాలో కంకటికిని పెద్దపెద్ద పురములో రెండవదియగు నిజాంసాగరు ప్రాజక్టు పూర్తి చేయబడియుండుటయు, తోన్సుచిన్నవల మైళ్లదూరము క్రొత్తరోడ్లు గోదావరిపై నూతనపోట్లు పెద్దవంతెనలతో సహా ఉపయోగమునకు వచ్చియుండుటయును యువరాజ యక్సలెన్సీ గారికి మరికొంత సంతోషమును కల్గింపగలదు. రెండువందల మైళ్లకుపైగా రైలువార్గములు రాకపోకల ఉపయోగమునకు తేబడినవి. మాది. జి. యస్. ఆర్. కంపెనీవారు సొంతముగా నుంచుకొన్న దైనదేమి, వారు పనిచేయుచుండిన యితరుల దైనదేమి—రైల్వే శిస్తుమంతయు సంస్థానమువారిచే కొనబడినది. రైల్వేకు తోడుగా మోటారు సర్వీసును కొండెంత్రకిందట ప్రారంభించి రైల్వేవాలకులు మార్గదర్శులైనారు. జిల్లా పట్టణములలో వీటివరకులను మ్యునిసిపాలిటీల వసతులను కల్గించుటకై ప్రత్యేకముగా ఏర్పరుచబడిన బోర్డు (చిన్న సంఘము) చేయదలచిన పనులనేకములు గలవు. రెండు పెద్దపట్టణములకు అప్పుడే క్రొత్త ఏర్పాటులు వచ్చినవి. పుత్రికకుండటికి ఇంక రెండు నెలలలో వచ్చును. ప్రధాన నగరములో నగరసంస్కరణ సంఘము (సిటీ ఇంప్రూవుమెంటు బోర్డు) ఇనుకస్థలములను బాగు చేయుచుండుటయే గాక, బీదలకు పండ్రెండు వందలకుపైగా నమూనాయిండ్లను కట్టించెను. క్రొత్త రాజమార్గములను ఉపయోగమునకు తెచ్చెను. భూమిక్రింద మురుగుకాల్వల ఏర్పాటు చాలామట్టుకుపూర్తి యయ్యెను. వానినను క్రొత్తవిధముగా నియమించుటయు, దానికి క్రొత్త యంత్రముల నిచ్చుటయు త్వరగా నెరవేరుచున్నది. విశ్వవిద్యాలయమునకు క్రొత్త కట్టడము ప్రారంభమైనది, మరియు ఉస్మానియా జనరలు వైద్యశాలయునకూడా ముఖ్యశాస్త్రము లప్రారంభింప బడినవి. వైద్యశాఖలో ముఖ్యపట్టణమందు రోగనివారణ ప్రయత్నములు మరణసంఖ్యను ప్లేగుమలేరియా బాధను తగ్గించినవి. పల్లెలకు వైద్యసౌకర్యములను సమకూర్చుటకై అన్ని జిల్లాలలోను సంచారౌషధ శాలలు ఏర్పరుపబడినవి. మితపానమునకు అనుకూలముగా నుండుటకై ఆబ్కారి పద్ధతి సంపూర్ణముగా మార్పుచెందింప బడుచున్నది. వ్యవసాయశాఖయొక్క పనిచాలా అభివృద్ధినిగాంచినది. అనేకపట్టణములలో వర్తకులను రక్షించుటకును సహకార నిధిని గల మార్కెటులు ఏర్పాటుచబడినవి. సాంక్రామిక వ్యాధులనోకదాని నివర్పుటకును చేతను సుంకపురేట్లను పూర్తిగా మార్పుటచేతను పరిశ్రమలకు ప్రోత్సాహము కలిగినది. లా, అడవుల (శాసనములు, శాంతి రక్షణ సంబంధించిన) విషయములలో న్యాయశాఖవారును చక్కనిపని అభివృద్ధిని చూపినారు.

సరిగా రాజ్యప్రతినిధిగారికి ఆగమనము కొంచెము ముందే నాకుటుంబములో ఆత్యానంద కరమైన విశేషము—నామొదటి మనుమని జననము—జరిగియుండుట నాకు అనేకవిధమైన సంతోషమును నిచ్చుచున్నది చరిత్రప్రసిద్ధములగు రెండు గొప్పవంశముల సంతతియు ఈశిశువుయొక్క రక్తనాళములలో పారుచున్నది. అట్టి ఈశిశువు హైదరాబాదు ప్రజలగొప్పగొప్ప ఆశలను తీర్చుటకు చిరజీవియై యుండుగాక!

అయ్యలారా, మీరందరునాతోకూడ హిజ్ యక్సలెన్సీలార్డు విలింగ్డను గారియొక్క ఆరోగ్యమున్ను విజయమున్ను గోరుచు పానము సేవింతురుగాక! సేవించునపుడు హర్ యక్సలెన్సీ లేడీ విలింగ్డనుగారు పేరును కలిపెదరుగాకయని నేను కోరుచున్నాను! ఆమె తనగొప్ప స్థానమునకు ఎంతో రామణీయకమును శోభను కల్గించుచున్నది.

వచ్చినవి. వచ్చినవి.

రామదాసు నాటకము సెట్టు

తెలుగు భాషలో ౬ రికార్డులలో పూర్తి డ్రామా

వెల రూ ౧౬-౮-౦ వి. పి. ద్వారా పంపబడును.

అడ్రసు:— బి. జి. చిమల్గికర్

గౌలిగూడ హైదరాబాదు (దక్కను)

కనుపడుటలేదు.

నా బావమరిది చి॥ గోళ్లమూడి శంకరరావు (శంకరయ్య) వ॥ తారకరామయ్య వయస్సు ౧౨ సంవత్సరములు, ౬ పై ౧౨ తేదీ ఫసలీనాడు నాయింటినుండి యెటో వెళ్లిపోయినాడు. నల్లని రూపు, ముందరివండ్లు కొంచెము పెద్దవిగా ఉంటవి. అంత బలశాలిగా ఉండడు. మితభాషి. పలకజాట్టు. నెత్తిపైన పుండ్లమచ్చలు. ఇంకా ఉపనయము కాలేదు. ౩¼ లేక ౪ అడుగుల యెత్తు. ఎవరైన కనిపెట్టి పంపినచో రు ౧౦ లు బహుమానము ఇచ్చెదను.

ఇల్లెందలపాడు గొట్టిపర్తి సుబ్బారావు, వకీలు

శ్రీ కృష్ణాభవను హోటల్

ఆబిడ్ బిల్డింగు హైద్రాబాదు

రుచ్యమగు ఫలాహారములు, మంచిభోజనము, ప్రతూజీకులకు విశ్రాంతి సౌకర్యములు అన్నియు చాకవెలలలో లభించగలవు. స్టేషనరీ సామానులుకూడ ఇచట అమ్మబడును.

కే. యస్. కృష్ణయ్య ప్రొప్రయిటర్

Krishna Bhavan Hotel.

జెనిథ్ ద్రాక్షాసవ

ఈ ద్రాక్షాసవము ఆయుర్వేద శాస్త్రప్రకారముగా తయారుచేయబడినది. క్షయరోగము, ఉబ్బసము, దగ్గు, రొమ్మునొప్పి, జలుబు, అజీర్ణము, మలబద్ధము, భేది, వాంతులు, కంటిరోగములు, మొదలగు రోగములకిది కుఠారము. చిన్నపిల్లల జాడ్యములకు యిది అమోఘము. సులభమైనవి రోచనముకలుగును. అజీర్ణముపశమింపజేసినోటికిఅన్నపురుచికలిగించును.

ఉపయోగించు విధము:— పెద్దవారలకు ౪ నుండి ౮ చెంచాలవరకు

చిన్నల ౨ ,, ౪ ,,

భోజనాంతరమునీటిలోకలిపి దినమునకు రెండు లేక మూడుసారులు వయోగించవలయును.

౧¼ పౌండు వెల రు. ౧-౧౨-౦ (కల్దారు)

౧ ,, ,, ౧-౦-౦ ,, ప్యాకింగు వి.పి. ఖర్చులువేరు

½ ,, ,, ౦-౧౨-౦ ,,

ది జెనిథ్ కెమికలువర్క్సు

Drakshasau

ప్రిన్సెస్ స్ట్రీటు బొంబాయి నెం॥ 2

సోల్ ఏజెంటు:—డౌండే బ్రదర్సు రెసిడెన్సీ హైద్రాబాదు

Sole agents:-Dounde Brothers Residency Hyderabad

"Zenith" B. P. Tinctures Liguis Extracts

విలువయైన జవాహరి నగలయొక్క వేలము

బొంబాయి హైకోర్టు 1932 సంవత్సరపు దావా నెం. 407 డిక్రీని గురించి తారీఖు 8 మరియు 9 వ డిసంబరు 1933 [శుక్రవారము మరియు శనివారము రోజులలో] మహమ్మద్ రహీమ్‌ఖాను, అక్షనర్లు, వేలము మూలకముగా అమ్మకము, జరుపుదురు

మహమ్మద్ రహీమ్‌ఖాన్ ఆక్షను హాలులో

స్టేషన్ రోడ్డు, నాంపల్లి, హైద్రాబాదు దక్కన్

మిక్కిలి విలువగల జవాహిరీలు, మెడగొలుసులు, వుంగరములు, చెవుల అంటుజోళ్లు, ముక్కుపుల్లలు, చీరలకు అంటించుపిన్నులు మొదలగునవి కావలసినవారు వీటినిచూచుటకు వేలమునకుముందు రెండురోజులనుంచి వీలుగానుండును స్త్రీలకు ప్రత్యేకస్థలము.

మహమ్మద్ రహీమ్‌ఖాన్ ఆక్షనర్.

స్టేషన్ రోడ్, నాంపల్లి.

బిరుదాంకితులకు విందు

(విలేఖరి)

ఇటీవల రాజాబహద్దరు అను బిరుదునందిన న్యాయమూర్తి రాజా [illegible] ఎల్. ఎల్. బి. గారి యొక్కయు, నవాబు బహద్దరు బిరుదుపొందిన న్యా. మూ. అమీర్ ముసాహెబు అలీగారి యొక్కయు గౌరవార్థము, ఆంధ్ర న్యాయవాదులలో ప్రముఖులగు కొండా వెంకటరంగారెడ్డి [హైకోర్టు వకీలు] గారు [illegible] స్వగృహమున గడచిన శనివారము [౨౧-౨-౪౩] నాడు గొప్ప విందుచేసిరి. సాయంత్రము ౫ గంటలవేళ, బ్యాండు వాయిద్యములు మ్రోగుచుండ గౌరవనీయులను వెలిసులు [illegible]. గౌ. పండిత [illegible] రావుగారును ప్రధాన న్యాయాధిపతియగు నవాబు మిర్జాయార్ జంగ్ బహద్దరు [illegible] సిద్దియార్ జంగ్ బహద్దర్, నవాబ్ అక్బర్ యార్ జంగ్ బహద్దరుగారును ప్రధాన అతిథులను నిలువు న్యాయమూర్తులును కాక పలువురు న్యాయశాఖాధికారులు వచ్చిరి. విఖ్యాత న్యాయవాదులగు దివాన్ బహద్దరు అరవముదు అయ్యంగారు, బి. ఏ. బి. ఎల్. ఎం. ఎల్. ఏ. ప్రభృతులును, న్యాయవాదులు హెచ్చువురును, మహాసభ్యులును చాలమంది విచ్చేసిరి. అతిథులు రాత్రి ౭ గంటలవరకు ఉత్సాహోత్సవములలో కాలముగడిపి విందు [illegible] ఫలహారములను సంతృప్తిగా సారగించిరి. శ్రీయుత పింగిలి వెంకటరామారెడ్డి, జోగముఖుగారును, శ్రీయుత రామకృష్ణారెడ్డిగారును, శ్రీ అక్కెపెల్లి జానకి రామారావు [illegible], [illegible] రామకృష్ణారావుగారు బి. ఏ. బి. ఎల్. మందుముల రామచంద్రరావుగారు, వైశ్య పత్రికాధిపతులగు శ్రీయుత నరసింగరావుగారును విందునందు పాల్గొనిన అన్ని ముఖులలో. వేర్వేరుగా నడిగినవారు అతిథులు వెళ్లునప్పుడు పూలహారములతో సత్కరింపబడిరి. వారిసంఖ్య నూరుకుమించి యుండును. శ్రీ వెంకటరంగారెడ్డిగారి భవనమును, విందు ప్రదేశమును ఆంగణమును విద్యుద్దీపములతో కళకళలాడుచు అలంకృతముగా నుండెను.

దత్త స్వీకార సంవత్సరమున విందు

(విలేఖరి)

నగరములోని వైశ్య ప్రముఖులును న్యాయవాదులును నగు శ్రీయుత తేలుకుంట వెంకటేశ్వరరావుగారు తమ దత్తపుత్ర స్వీకార మహోత్సవ సంవత్సరమున గత మంగళవారము సాయంత్రమున మిత్రులకు విందొసగిరి.

విఖ్యాత న్యాయవాదులుగా [illegible] ఇటీవల [illegible] వచ్చియుండిన శ్రీయుత [illegible] రావుగారును, శ్రీయుతులు [illegible] ప్రసాదు, కేశవరావు, శ్రీనివాసరావు, శ్రీనివాసరెడ్డి, మిస్టర్ [illegible] బి. ఏ. ఎల్. ఎల్. బి. [illegible] గారు, మాడపాటి హనుమంతరావుగారు ఇంకను పలువురు న్యాయవాదులు ను ఇతర మిత్రులును విందుకు విచ్చేసిరి. [illegible]. ఫలములు, పచ్చులు [illegible] తాంబూలములు ఇవ్వబడెను. తరువాత [illegible] గ్రామఫోను పాటల నానందముగ వినుచుండిరి [illegible]. తాంబూలము సుగంధ ద్రవ్యముల చేతను సత్కరింపబడి సాయంత్రము ౮ గంటలవరకు గడుపబడెను.

శ్రీయుత వెంకటేశ్వరరావుగారు మిత్రులందరికిని పరామర్శించుచు సంతోషమును వెలిబుచ్చిరి. ఆంధ్రవైశ్యులలో న్యాయవాద వృత్తియందున్నవారు చాల కొలదిమంది హైదరాబాదునందు మిక్కుటముగా [illegible] వృద్ధికాములగు వెంకటేశ్వరరావుగారు పేర్కొనదగినవారు. వీరు విద్యావంతులును ఉత్సాహవంతులును నై యున్నారు. వీరవంటివారు ప్రజాహిత కార్యములలో పాల్గొని [illegible] అవశ్యకమెంతయో నికలదు. వీరు ముందు దేశకార్యములందు పాల్గొనెదరని వైశ్యులలో పలువురు ఆశించుచున్నారు.

ఈవిందునందు మిర్యాలగూడెము వాస్తవ్యులు న్యాయవాదులునగు శ్రీయుత బది నారాయణ గుప్తగారును, సూర్యాపేట నివాసులును సుప్రసిద్ధ దేశకార్య తత్పరులగు [illegible] లింగన్న గుప్తగారును నుండుట గొప్ప విశేషము. వైశ్య సోదరులందు కొంత నూతనోత్సాహము కలుగుచున్నదనుట కిదియొక నిదర్శనము

శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషానిలయము

వైనిలయపు వార్షికోత్సవము, ఎన్నికలు ౧౮ వ డిసెంబరు గురువారము సాయంకాలము జరుగును మహాజనసభయందు తీర్మానములు ప్రవేశపెట్టగలదినవారు సభ్యులు ముందుగనే కార్యదర్శికి తెలుపవలెను

ఇ. సీతారామారావుగారు కార్యదర్శి

బరారునుగూర్చి ఫర్మాను

వైస్రాయిగారి ప్రకటనకై శ్రీప్రభువుగారి సంతోషము

డిసెంబరు ౧ వ తేదినాడు మాప్రభు శ్రీ నిజాం ప్రభువుగారు క్రింది ఫర్మానును జారీ చేసినారు:—

„హిజ్ ఎక్సలెన్సీ వైస్రాయిగారు నాసంస్థానము వదలిపోవుటకుముందు సంస్థానమువారు గావించిన విందులో వారుచేసిన ప్రకటనను అంగీకరించుటకై ఈమధ్య బ్రిటిష్ ప్రభుత్వముతో జరిగిన రాయబారముల ఫలితముగా ఇండియాలో ఫెడరలు రాజ్యాంగమును ప్రారంభించునపుడు నా బరారు రాష్ట్రముయొక్క భావి పరిపాలనా విషయమున చేయబడబోవు క్రొత్త యేర్పాటులయెడ నాసంతృప్తిని తెలుపవలసియున్నది. ఈవిర్పాట్ల వివరముల ప్రకటనకై నా ప్రజలు చాలా ఆతురముతో ఎదురు చూచుచుండగలరు ఈయేర్పాట్లవల్ల నా బరారు రాష్ట్రము మధ్యరాష్ట్రములవలెనె హిజ్ మెజస్టీ (జార్జి చక్రవర్తి) గారి రాష్ట్రముతో కలిసి బరారును „మధ్య రాష్ట్రములు—బరారు” అను పేరుతో వ్యవహరింపబడు ఒకరాష్ట్రమునకె పరిపాలింపబడగలవు, కాని బరారురాష్ట్రముపై నా ప్రభుత్వము వట్టి మాటమాత్రమునదిగాక క్రియారూపమునగూడ [illegible] మునకు పాటింపబడునట్లు చిహ్నములు ఉండగలవు. ఇండియాలో రాజ్యాంగనిర్మాణ వృద్ధి ఈవిషయమున ప్రకటన సాధ్యమైనంతత్వరలో చేయుటకు వీలిచ్చు బ్రిటిష్ ప్రభుత్వమున్ను నాప్రభుత్వమున్ను అశించుచున్నవి. ఆప్లోవచ్చే యిప్పుడు కుదిరిన పరిష్కారమువలన నాకున్ను ఆనందమును నాప్రజలును పడయుకొనవచ్చును.”

CASTOPHENE
REGD.

మలబద్ధము తొలగిపోవును,
కడుపుకు బలమొసంగుటకును,
దివ్యౌషధము

మలబద్ధము మీ ఆరోగ్యమును చెరుపును తలనొప్పి, వికారము, జబ్బు అజీర్ణము మున్నగునవి కలిగించును. దీనిని పోగొట్టుకొనుటకు కాస్టోఫెన్ చాక్లెట్ విరేచనకారియగు చాక్లెట్ నుపయోగించుడు, ఇది అన్ని బాధలతో అరించును అన్నకోశమును. కొర్దమును బాగుపరచును, విషపదార్థములను దేహమునుండి తొలగించును.

కాస్టోఫెన్ మెత్తదిగను, సురక్షితముగను, పనిచేయు ను అభ్యాసము లేకుండ చేయునట్టిది. ఇది వాడుటకు అహ్లాదకరముగను, చాక్లెటువలె రుచికరముగను, నుండును అన్ని ఔషధ విక్రయశాలలలో దొరుకును. 3 చాక్లెట్లు గల పాకెటు వెల ౨ అణాలు ౨౫ గల పెట్టెలు [illegible]

క్యాస్టోఫెన్ మానుఫాక్చరింగ్ కంపెనీ (ఇండియా)
పోస్టుబాక్సు నం. ౮౮. కరాచీ
కెమిస్టులందరి వద్ద దొరుకును.

Castophene Manufacturing CO INDIA
P O B No 88 KARACHI

చిరకాలమునుండి బాధించుచున్న మూత్రవ్యాధులకును (గనేరియాకు) వ్యాధికిని

క్రొత్తగా కనిపెట్టబడిన దివ్యౌషధము

గనోకిల్లర్ (రిజిష్టరు)

GONO KILLER

ఈ యౌషధము ఇంగ్లీషు మందులను దేశీయ ఔషధములను పుచ్చుకొనిన [illegible], యింజక్షనులవలనను [illegible] లాభము లేకపోయిన రోగులను కపటప్రయత్నముగా మా గనోకిల్లరును గూడ పుచ్చుకొని చూడుడు. [illegible] క్రొత్తగా [illegible] మూత్రవ్యాధులు స్త్రీలకైనను పురుషులకైనను గనోకిల్లరు తప్పక [illegible]. మూత్రము [illegible] మూత్రముపోవుడు [illegible] తగ్గిపోవును. మూత్రనాళమునందలి వాపు తీసివేయును. ఆగవ్యాధి (గనోకోకసు) వలన మూత్రము [illegible] మూత్రద్వారమునుండి పోవు చీము మూత్రద్వారము యొక్క వాపు, మూత్రద్వారము యొక్క మచ్చవుండు పొరయొక్క వాపు, మూత్రాశయముయొక్క వాపు, లేక మూత్రశక్తియొక్క వాపు, నరములజబ్బు, మున్నగువ్యాధు లన్నియును స్త్రీలకును పురుషులకును గూడ గనోకిల్లరు వలన కుదురును. వీర్యము (చీము) పోవుట, మూత్రవ్యాధులు మున్నగునవిగూడ దీనివలన కుదురును. ౨౦ మాత్రలుగల సీసా ఒకటికి రు ౩-౦-౦ వి. పి. ఛార్జి ప్రత్యేకము.

కృత్రిమములు చూచి మోసపోకుడు. „కోడి” మార్కు గమనింపుడు.

కృత్రిమములుచూచి భ్రమజెందకలరు మా „ కుంభ” మార్కు గమనింపుడు

అడ్రసు:—డాక్టరు డి. యన్. జస్వాని గిర్గాను వెనుక రోడ్డు బొంబాయి ౪.

Agent — D. J. PARIKH & Co, Station Road, Secunderabad

ది జనరల్ అష్యూరెన్సు సొసైటీ, లిమిటెడ్, అజ్మీర్.

ఈ క్రింది సంఖ్యలే మా స్థితిని తెలుపగలవు

అమలులోనుండు భీమామొత్తము—రూ ౨౨౫౦౦౦౦౦	సంవత్సరాదాయము — ౮ ౧౮౦౦౦౦౦
పెట్టుబడిలోనున్న ఫండు— ,, ౭౫౦౦౦౦౦	చెల్లించివేయబడిన క్లెయిములు — ౨౫౦౦౦౦

౧౯౩౩ వాల్యుయేషన్ సంవత్సరపు బోనసు

(ఇదివరలో చెల్లించినది)

సంవత్సరమునకు వేయింటికి ౨౨౫

భీమాచేయుటకును ఏజెన్సీతీసుకొనుటకును ఇంతకంటె మంచిజీవిత భీమాసంస్థలేదు ఏజంట్లు కావలెను. దరఖాస్తులను క్రింది అడ్రసుకు పంపుడు:—

ఎస్. ఆర్. సర్దేశాయి చీఫ్ ఏజంట్ ౧౯౮ గిర్గాం రోడ్డు, బొంబాయి నెం. ౪ (లేదా) ఎస్. టి. కృష్ణారావు ఆర్గనైజర్ ౧౯౩, రెసిడెన్సీబజారు. హైదరాబాదు (దక్కను)

ఏం స్వామీ రా?

—

ఆహమ్మో విద్యాశాఖయ్యా! ఎంతటి విచిత్రమైన ధ్యానము! ఎప్పుడైనా యీమాట ఇదివరకు విన్నామా? నేటికి గోలకొండ పత్రికామూలమున తెలుస్తున్నది. అయ్యో ఏమనుకున్నారు! వామన నాయకస్వామివారు ఆర్యసమాజములో కలిసిపోయినారట! ఈ ఎంతమాట! ఎంతమాట!! ఎంతమాట!!!

* * * * *

ఏమీ! ఎవరయ్యా ఆమాట అన్నవారు?"

* * * * *

"ఇంకా మీకు సందేహమా!.... పైగా ఒక వాయకుగారితో ఆయిపోయిందీ? హనుమంతరావు, బాలాప్రసాదు, కేశవరావు, ప్రతాపరెడ్డి వీరందరూ కూడానట! అంతా కట్టకట్టుకొని అందులో దూకేవారట! పాపము!

* * * * *

కేశవరావు మొదటినుంచీ ఆర్యసమాజమును పెండ్లి కట్టుకున్నవాడే అయిన దానికి ఆశ్చర్యమేమయ్యా స్వామీ!

* * * * *

పిచ్చి గాలి! ఆ కేశవరావు కాదయ్యా, వాయినా ఆయన వచ్చిపోయి కలగలేదండాయె! ఏ తెలివి తెల్లారినట్టున్నది! ఆయన విధవా వివాహాల ఖానామువెట్టినవాడాయె! ఈన కొత్త కేశవరావయ్యా, మహాస్వామి! ఈన యే ఆధముశుభము ఎరుగనివాడు! ఏజోలిపోడు! హనుమంతరావు ప్రతాపరెడ్డి వీండ్ల మాటపోనీ! వీండ్లు ఆర్యసమాజము చేరితే యెంతనష్టము, మనలోవుంటే ఏమాత్రములాభము! వీండ్లు కిళ్లతరగా గాని, కొంచము గీచిచూడండి! వీండ్లు సర్వసమాజకులు! ఒకటా రెండా! వీండ్లది లెక్కలేదు! కాని—

* * * * *

"సరే కాని, నాకు తోచటంలేదు ఈ బాలాప్రసాదుకేమిమతిపుట్టిందయ్యా?"

* * * * *

నాహా! అదే ఆశ్చర్యం! దేవాలయాలు ధర్మశాలలూ అంటే భక్తికలవాడంటారు కదయ్యా ఆ బాలాప్రసాదుకు అతడు యెందుకుచేశిపోయినాడు!

* * * * *

అయనమాట బానియ్యండి కాని వవాహాలు, దేవతార్చనలు, బ్రాహ్మణ భోజనాలూ చేయించుతూవుండే వామన నాయకుగారు—ఆర్యసమాజముతో విరుద్ధముగావుండి శాస్త్రార్థాలు చేయించే వామననాయకుడా ఆర్యసమాజములో కలవడం—

* * * * *

కలవడమే కాదు మాయయ్యా! యాదగిరి దేవాలయములో పూజా పురస్కారాలు అన్నీ ఆర్యసమాజపద్ధతి ప్రకారము చేయించవున్నాడట! యేమి సాహసమో కానీ ఆదేమి చేటోసుమా

* * * * *

యెవ్వడయ్యా—ఇటువంటి పిచ్చికూతలు కూశినవాడు వాడి నోట్లోయింత—! నాకు వళ్లుమండుతున్న దిబుద్ధిలేనివాడు! ఆర్యసమాజము పద్ధతి ప్రకారము దేవాలయములే ఉండకూడదు—విగ్రహములను పూజించనేకూడదు—విగ్రహారాధనము చేసేవాడు ఆర్యసమాజకుడెట్లా అవతాడయ్యా! యాదగిరిగుట్టకు పోయినవాడు వామననాయకుడు స్వామికి పులిహోరతో భోగము చేయించాడుట! పోయినవాండ్లంతా దేవాలయములోకి పోయి దణ్ణాలు, పెట్టి స్వామికి రూపాయీ అర్ధ కానుకలు వేశారట! ఇంకేమి ఆర్యసమాజకులండి. శుద్ధాబద్ధాల కూతలు!

* * * * *

అస్సలుసంగతి యేమంటారా? వినండి. యీమాటలు అన్నవాడికి బుద్ధికి ఆరవెలివనల దూరము! వాడికి ఆర్యసమాజమంటే యేమో తెలియనే తెలియదు. యాదగిరి దేవాలయము విషయములో వామననాయకుడు మొదలైనవాండ్లు శ్రద్ధపుచ్చుకున్నారంటే తన ఆటలు సాగవని తనవర్తనము బయటపడుతుందని తనకు ద్రవ్యనష్టము అవుతుంది అని అనుకున్నవారెవరో—ఆర్యసమాజమంటే తురక అధికారులకు ఆగ్రహము కలుగుతుందనుకోని నాల్గు పిచ్చికూతలు వ్రాసి తాలూకుదారు సాహెబ్ గారికి యిచ్చాడేమో! ఛీఛీ!!

—

కరీం భాయ్ మిల్లులు

—

మేనేజింగు ఏజెన్సీ మార్పులు

ఇండియన్ బ్లీచింగ్ అండ్ డైయింగు మిల్లులవారు నవంబరు ౧౭వ తేది మధ్యాహ్నము బొంబాయిలో కరీంభాయ్ హౌసులో యఫ్ ఇ దిన్షాగారి అధ్యక్షత్వమున సభచేసి సదరు మిల్లులకు మెసర్స్ ఫతేలాల్ గగల్భాయ్ అండ్ సన్స్ వారిని మేనేజింగు ఏజంట్లను చేయుటకు తీర్మానించిరి అధ్యక్షులవారు తీర్మానమును మరియొకసారి విచారించుటకై వాయిదా వేయవలసినదని సూచించెను గాని ఆసూచన అంగీకరింపబడలేదు అయిన డైరెక్టరు వర్గము మఫత్లాలుతో అంగీకరింపనిపక్షమున అప్పుడేమి చేయవలసినది ఆలోచించుటకై మరియొక సభ చేయవలసివచ్చు ననిరి

పజల్ భాయ్ మిల్లులవారు నవంబరు ౨౪వ నాడు బొంబాయిలో కరీంభాయ్ హౌసులో యఫ్ ఇ దిన్షాగారి అధ్యక్షతను సభకూడిరి తీర్మానమేదియు చేయబడలేదు కారణమేమనగా అంతవరకు ఎవరుగాని సదరుమిల్లుల మేనేజింగు ఏజన్సీ తీసికొనెదమని ముందుకురాలేదు అందువల్ల దిన్షాగారు ఆమిల్లులు లిక్విడేషన్ పొందినను మేలేయనిరి. కాని వాటాదార్లు కొందరు ఒప్పుకొనలేదు, మ. ఘ, వ. నిజాం ప్రభుత్వముతరఫున కమార్ త్యాబ్జీగారు తగినవారెవరైనను మిల్లులను చక్కగా నిర్వహించుచో శ్రీ నిజాంగారు కావలసిన డబ్బును సప్లైచేయగలరని చెప్పిరి. అంతట వాటాదార్లు కొందరు ఒక వ్యాపారస్థుడు ఏజన్సీ నిపుణముగా నిర్వహించగలడనిరి. దిన్షాగారు కమిటీసభ్యులను ఆపెద్దమనుష్యునితో మాట్లాడి ఆయన ఏమనునది డైరెక్టర్లకు తెలిపినచో విచారించగలరనిరి. అంతటితో సభ ముగింపబడెను.

నవంబరు ౨౭నాడు దిన్షాగారి అధ్యక్షతనే ఇబ్రహీం పఠాని మిల్లుల వాటాదార్ల సభజరిగెను మిల్లులు రూ౫౦౦౦౦౦ల వరకు అప్పుపడుటయేగాక రూ ౬ లక్షలు నష్టపడుటవల్ల వాటి ఏజన్సీకై ఎవరును ముందుకు రాలేదనియు కాబట్టి వాటాదార్ల సభను ముగించివేయ వలసినదనియు దిన్షాగారు సూచించిరి. కాని వాటాదార్లు ముందు ఎవరైనను ఏజన్సీని కొనువారు దొరకవచ్చునను ఆశతో సభను డిసెంబరు ౧౧ నాటికి వాయిదావేయుటకు తీర్మానించిరి. సభ ఆఖరున వాటాదారును ఫతేలాల్ గగల్ భాయ్ ఉస్మాన్ కొఖాని, ఏ బేగుమహమ్మద్ ఆ మనుష్యులతో కలిసి మాట్లాడవలసినదిగ సూచన చేయబడెను

వింతలు విశేషములు

౪౫ టీస్పూనుల మ్రింగినస్త్రీ

అమెరికాలో న్యూయార్కు నగరములో సెంట్రల్ ఇస్లిప్ హాస్పిటల్ [పిచ్చివాండ్లకు] లో ఒక స్త్రీ కడుపులోనుండి శస్త్రముచేసి ౪౫ టీస్పూనులు ౬ ఇతరవస్తువులు తీయబడినవి. ఆస్త్రీ కడుపులో బాధయని ఏడ్చుచుండిగా యక్స్రే ఫోటో గ్రాఫు తీసిన నబడెను అప్పుడు కడుపులో ౪౫ టీస్పూను లు పేర్చి పెట్టినట్లును రెండు తలుపు గడియలు. ఒకపెద్ద మరమేకు, ఒకసూది ఒకపెన్సిలు ఒక గాజుముక్క కనబడె ను డాక్టర్, ఇ రేమండ హార్ట్రిల్ పరమగాను శస్త్రము చేసిరి అడిగినవారి కందరికిని దనర్జను ఆస్త్రీ ౫౪ వస్తువుల ను నిజముగా మ్రింగియుండినట్లు తెలుపుచున్నాడు

ఇంగ్లాండులో మోటర్లవల్ల సం॥ ౧ కి ౭౦౦౦ మంది మర్గయే

ఒక పార్లమెంటు సభ్యుడు వోకింగులో ఉపన్యా సమిచ్చుచు ఇట్లుచెప్పెను, " హత్యలు జరుగుచునే యుండ వలెనాలేక మోటారువ్యాపారము నాశముచేయ బడవలెనా అనువిషయమున మనదేశమే దానినోడి దానిని నిర్ధారణచేసి కొనవలెను ప్రతిసంవత్సరము ౭౦౦౦ మంది చావులను ౨౫౦౦౦౦ మందికి గాయములను చూచుచు యూరకుండెజాలము ఇదిఏవిధముగనైన పరిష్కారముగావించో ఎప్పుడో ఒకరోజ కీటను దేశము మోటరువ్యాపారమును సాగుచుండ వీయవచ్చు నాఅని విచారించువప్పుడు మోటరువ్యాపారస్థులు ఊరక చూ చుచుండ వలసివచ్చును "

కోతినుండి మనుష్యుడుపుట్టుట

ఇప్పుడు పెకింగులో క్రొత్తగా తలపుర్రెలు ఎముకలు మొదలైనవి దొరకినవట వాటినిబట్టి శాస్త్రజ్ఞులు మనుష్యుడు ప్రాచీనత మానవు ఆదివిజాతి మనుష్యుడుగా నుండుటకు ౨౦౦౦౦౦౦ ఏండ్లుముందు ఒకజాతికోతి (బాబూన్)గా నుం డెనని ఊహింప బడుచున్నది ఈవిషయమునంతయు రాక్ ఫెల్లర్ ఫాండేషన్ మెంబరులను డాక్టర్ బ్లాక్ దొరగారు చైనా జియాలాజికల్ సొసైటీయొక్క వార్షికసభ యందిచ్చిన ఉ పన్యాసములో విశదించెను

ప్రాచీనకాలమందు భారతదేశములో సైన్సు

ఇది స్కాలర్ మాసపత్రికలో లోక వ్యాసములో ఇ యస్ పరమేశ్వరయ్యర్ గారు ప్రాచీనకాలమందు భార తదేశములో సైన్సు లేకపోలేదని యిట్లు వ్రాయుచున్నాడు -

క్షేత్రగణితము ఏర్పడి-విధము మతముతో సంబంధము గల్గియుండెను మత సంబంధ యజ్ఞయాగాది కర్మల లో లెక్కలను ఉపయోగింపవలెనని వచ్చుటచే అది ఉత్పన్న మైనది పిథగోరస్ థియరము అనబడు క్షేత్రగణితసూత్రము వలెనే యిప్పుడు "యూక్లిడు" లోనుండు సూత్రములలో అ నేకములు అకాలపు హిందువులకు తెలిసియుండెను క్రీస్తు త ర్వాత ౫ వ శతాబ్దిలో ఆర్యభట్టునికి వలయము యొక్క విస్తీ ర్ణము ౫౭ అని తెలిసియుండెను యొక్క వి లు వ ౩.౧౪౧౬ అని అతడు కనుగొనెను క్షేత్రగణితములో కిష్ట విజ్ఞానముల నశేషముల నతడు చేయగల్గియుండెను ౧౨ వ శతాబ్దిలో భాస్కరాచార్యుడు తనకుముందుండిన శ్రీధర వ రాహమిహిర, బ్రహ్మగుప్తాదుల చర్చితవిషయము ఒకటిగాచేర్చి వ్రాసియున్నాడు

భూమి ఆకర్షించుటవలన పదార్థములు పైనుండి క్రిం దపడునని భాస్కరాచార్యునికి తెలిసియుండెను గ్రావిటీ [గురుత్వాము?] తెలిసియుండెనుగాని దానికిసంబంధించినవియు మనువ్రాతమ [లో] తెలిసియుండలేదు పదార్థములు క్రింద వికాటంకముగా పడునప్పుడనుభవించు కదలికయున్ను తెలిసి యుండెను, పదార్థముల చలనమునకు వేగము కారణమని భాస్కరుడు తలచెను ఇంగ్లాండులో ఇసాక్ న్యూటన్ చెప్పిన అభిప్రాయములతో ఒకపోలికయున్నది వైశేషిక దర్శనము

... యొక్క సాపకుడగు కణాదుడు అణు పరమాణుతత్త్వమును విమర్శించినాడు. యోగశాస్త్రము [ఎలిమెంట్స్] యొక్క యో గాలాలుపనుండి ఉత్పన్నములైనవని జైనులు నమ్మియుండిరి, భౌతికశాస్త్రమున ఇప్పటి హైడ్రోజన్ [ఉదజవాయువు] నీ టి సంబంధమున బట్టి జన్మించున్నది ... ప్రతిఫ లించు విధమున్ను రిఫ్లెక్షన్ అను విధమున్ను ఉదయనాచార్యుడు వివరించియుండెను; క్రమేణ తెల్లని చలనమువలన కల్గును న్నవని తలంచబడుచుండెను

విద్యుచ్ఛక్తిచే సంగీతము

ఇంగ్లాండులో ప్రొఫెసర్ థెరెమిన్ గారు విద్యుచ్ఛ క్తి సహాయముతో సంగీతమును పుట్టింపవచ్చునని కనిపెట్టిరి కాని వారికప్పుడు శాస్త్రమైన సాధనము (యంత్రము) లేకా యెను వారికి ఉండిన యంత్రమైనను చాలఎక్కువ ఖరీదుగ లదై యుండెను కాని అప్పటివారికి అదిశేషమే ఆశ్చర్యము ను కల్గించెను అయితేయిప్పుడు ఆయంత్రమునకంటె చాలా సులువైనదియును తేలికగాను చేయుటకునూడా వీలైనయంత్రమొకటి తయారు చేయబడినది అదిఅయిదు గినీలకెల్లరలో మార్కె టులో దొరకగలదట దానితో మార్టిన్ లోజ్ మన్ గారు టెన్నీసువంటి ఒకక్యాబినెట్టు ముందునిలుచుండి సంగీతము పా డించెను ఆడెస్కుపై పాడుగనీనలో వాపు కఢ్డీయొకటి ౧౨ అంగుళములది ఉండెను లోజ్ మన్ చేసినదంతమాత్రమే చేతనిక డ్డీకరకు పోనిచ్చుచు రానిచ్చుచు ఉండెను అమాత్ర మునకే ఆనందకరమైన రాగములనించు చుండెను

స్వర్గోన్మార్గప్రతికేయముడగా హాస్యము

అమెరికాలో స్వర్గోన్మార్గ వారివిక్రికర్ కేస్యమాచు ... ఈనవి స్వర్గోన్మరాల్ ఆదలికి ... ఒకగ్గ్రామమ ... ఇప్పుడు ... నూయార్కులో ... సూటిగా ... ప్రచురించెను అక్కడ ... గవర్నరు ౧౦౦౦౦ తుంటిగ ... నల్లసంఘ ... కనుగోనుసంఘము ... ప్రకటించెను

ప్రపంచ జనాభా

ఈ ప్రపంచములో ౧౯౫౦౦౦౦౦౦౦ మంది జనాభాయని తలచబడుచున్నది అందులో మొత్తము క్రైస్తవులు ౬౯౨౪౦౦౦౦౦ మంది గలరు తక్కినవారు —

యూదులు (Gews)	౧౬౧౩౦౦౦౦
మహమ్మదీయులు	౨౦౯౦౨౦౦౦౦
బౌద్ధులు	౧౫౦౧౯౦౦౦౦
హిందువులు	౨౩౦౧౫౦౦౦౦



Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Balakrishna Reddy.